


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

సోమవారం 14 జులై 2025 | పేజీలు 8








# జనజాతరలా ఏలూరి ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

**వైఆర్ హైస్కూలులో శిబిరానికి తరలివచ్చిన ప్రజలు**

**813 మంది హాజరు, 350 మందికి శస్త్రచికిత్సకు రిఫర్**

**లక్ష మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలే లక్ష్యం**

**నిరంతర ప్రజా సేవకుడు ఎమ్మెల్యే ఏలూరి: వక్తలు**

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు వై.ఆర్ హైస్కూలులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారధ్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం జనజాతరను తలపించింది. ఆదివారం నోవా అగ్రి గ్రూప్, ఏలూరి ఛారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు



చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి ఉదయం 8 గంటల నుంచే పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో క్యాంపు జన సందోహంతో కిక్కిరిసింది. ఉచిత వైద్య శిబిరానికి 813 మంది హాజరు కాగా 350 మందికి శస్త్రచికిత్సకు రిఫర్ చేశారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మంచినీటి సౌకర్యం భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో

మిగతా 6లో

## హోరాహోరీగా ముగిసిన బ్యాడ్మింటన్ పోటీలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ఒంగోలు లార్డ్‌కృష్ణ అకాడమిలో ఆదివారంతో ముగిశాయి. ఈనెల 12, 13 తేదీల్లో లార్డ్‌కృష్ణలో జరిగిన జిల్లాస్థాయి 52వ బ్యాడ్మింటన్ పోటీల్లో క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొని తమ సత్తా చాటారు. పోటీలు ఆద్యంతం నువ్వా నేనా అన్నట్లు సాగాయి. ఆదివారం జరిగిన పోటీల్లో అండర్-11 బాలుర సింగిల్స్‌లో విజేతగా చర్విక్ జై, రన్నర్‌గా ఆర్యనందన్ నిలిచారు. బాలుర డబుల్స్‌లో అరుపా నందన్, చర్విక్‌జై విజేతలుగా జైదేవ్, అఖిల్ రన్నర్‌గా నిలిచారు. అండర్-13 సింగిల్స్ విజేత అఫరాన్, రన్నర్‌గా అఖిల్ నిలిచారు. అండర్-13 డబుల్స్‌లో అఖిల్, సంకల్ప్ నిలిచారు. రన్నర్స్ అభిరామ్, రిషి నిలిచారు. అండర్-15 బాయ్స్ విన్నర్ షణ్ముఖ వర్ధన్, రన్నర్ శ్రీఅనూష్, అండర్-15 బాయ్స్ విజేతలుగా షణ్ముఖ వర్ధన్, అఫ్రాన్ రన్నర్స్‌గా శ్రీయన్స్, అనురాగ్ నియోల్, బాలికలు అండర్-11 విన్నర్ ఇషిత, రన్నరు రీత్విక, డబుల్స్‌లో విన్నర్స్‌గా సహస్ర, ఇషిత, అండర్-13 సింగిల్స్ విన్నర్ ఇషిత, రన్నర్ ఫియానా, డబుల్స్ విజేతలుగా ఎస్విత, హర్షిని, రన్నర్స్ రీత్విక, లిఖిత నిలిచారు. అండర్-15 సింగిల్స్ విజేతగా ఎస్కె రబియా, రన్నరు వినూత్న, డబుల్స్‌లో విజేతలుగా వినూత్న, ఎస్.కె రబియ, రన్నర్స్‌గా ఎస్విత, సింధు నిలిచారు. అండర్-17 బాయ్స్ సింగిల్ విన్నర్ జి.షణ్ముఖ వర్ధన్, రన్నర్ శ్రేయంష్, డబుల్స్ విన్నర్‌గా వై.తారక్ రామ్‌చరణ్, అరూప్ నియో, రన్నర్‌గా వర్షిత్, ఇనాక్ నిలిచారు. అండర్-19 డబుల్స్‌లో విజేతలుగా జి.హార్విత్, అభిలాష్ నిలిచారు. రన్నర్స్ ఎం.సూర్యకిరణ్, ఋషి నిలిచారు. మెన్స్ సింగిల్స్ విన్నర్‌గా ఆర్.రాహుల్, రన్నర్ విజయ పవన్‌కుమార్ నిలిచారు. మెన్స్ డబుల్స్ విజేతలుగా

మిగతా 6లో





## నేడు మార్టూరు, అడుసుమల్లిలో బర్లీ కేంద్రాలు ప్రారంభం



పర్చూరు, మేజర్‌న్యూస: బర్లీ పొగాకు రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో మరో మూడు బర్లీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. స్థానికంగా అందు బాటులో ఉన్న గోడౌన్ సౌకర్యాన్ని, సామర్థ్యాన్ని పరిశీలించి రైతుల పంటను కొనుగోలు చేసేలా శరవేగంగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావడం చరిత్రలో ఓ కిలక నిర్ణయం అన్నారు. ఈనెల 14న సోమవారం ఉదయం 10 గంటలకు మార్టూరు వ్యవసాయ మార్కెట్ గోడౌన్ (ఏఎంసి)లో నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మధ్యాహ్నం 12 గంటలకు అడుసుమల్లిలో యద్దనపూడి మండల రైతుల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన మరో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. 15న మంగళవారం సాయంత్రం 4 గంటలకు గోనసపూడిలో నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు. సాయంత్రం 5 గంటలకు గోనసపూడిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ప్రభుత్వం ఏడాదిలో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామని వెల్లడించారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఘనంగా నాంచారమ్మ తల్లి కొలుపులు

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: నాంచారమ్మ అమ్మవారి కొలుపులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పిట్టలవానిపాలెం మండలం ఖాజీ పాలెం గ్రామంలో గత మూడు రోజులుగా గ్రామ దేవత శ్రీ నాంచారమ్మ తల్లి కొలుపులు వేలాదిమంది భక్తుల ప్రత్యేక పూజలు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత పొంగళ్ల కార్యక్రమంతో ప్రారంభించిన కొలుపులు గ్రామస్తుల మొక్కులు చెల్లించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొలుపులు సందర్భంగా కనక తప్పెట్లు మంగళ వాయిద్యాలతో అమ్మవారి పావనాన్ని గ్రామంలోని అన్ని బజార్లు ప్రత్యేకంగా ఊరేగింపు నిర్వహించారు. ఆషాడ మాసంలో



అమ్మవారి కొలుపులు నిర్వహించటంతో గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఆషాడ సారె అందజేశారు. ఈ ప్రాంతంలో ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో సుభిక్షంగా జీవనం సాగించేలా అమ్మవారు ఆశీర్వదిస్తారని ప్రజల నమ్మకం. చివరిగా పోతురాజు స్వామి నైవేద్యాలతో అమ్మవారి కొలుపులకు ముగింపు పలుకుతారు కేరళ నుండి వచ్చిన వాయిద్య బృందం చేస్తున్న నృత్య ప్రదర్శన గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. కొలుపులు సందర్భంగా గ్రామానికి చెందిన ప్రజలు వారి బంధువులు సుదూర ప్రాంతాల నుండి ఈ ప్రాంతానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ ఆశీస్సులు అందుకున్నారు.




## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎస్ఐ

కొల్లూరు, మేజర్‌న్యూస్: గ్లోరీ ఆర్ఫనైజ్ హెూమ్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది పేద పిల్లలకు వారి చదువుకు సంబంధించిన పుస్తకాలు, బ్యాగులు, పరీక్ష పాడ్స్, పెన్నులు జామెంట్రీలు విద్యార్థులకు పంచారు. కొల్లూరు గాంధీనగరంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కొల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ జానకి అమర వర్ధన్ పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి బార్ ఆసోసియేషన్ ప్రసిడెంట్ బేతాళ ప్రభాకర్,అడ్వకేట్ దాసరి సుధీర్, అడ్వకేట్ అశోక్,విజన్ ఆఫ్ హెూప్ మిషన్ డైరెక్టర్ (ఏపీ హైకోర్టు అడ్వకేట్)అమర్తలూరి రవీంద్ర బాబు పాల్గొన్నారు.

## నేడు అన్న క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిరుపేదలకు రూ 5 లకే భోజనం అందించాలనే నిర్ణయం తో రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్ లు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ అందులో భాగంగానే వేమూరు శాసన సభ్యులు,మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు గారి ఆదేశాలతో మన భట్టిప్రోలు మండల పరిధి లో భట్టిప్రోలు గ్రామంలో బౌద్ధ స్థూపం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలములో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు సన్నాహాలు చేయడం జరుగుతుందన్నారు. సోమవారం మధ్యాహ్నం గం 3.00 లకు శాసన సభ్యులు ఆనందబాబు గారి చేతుల మీదుగా అన్న క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని సాయిబాబా తెలిపారు.శాసనసభ్యులు ఆనందబాబు గారు పాల్గొనే అన్నా క్యాంటీన్ శంకుస్థాపన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా సాయిబాబా కోరారు.

## మహిళా ఉపాధ్యాయులకు వ్యాసమహర్షి పురస్కారాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన ఇరువురు మహిళ ఉపాధ్యాయులకు వ్యాస మహర్షి పురస్కారాలు లభించాయి.జ్ఞాన సంపదకు తొలి గురువు,మహా భారతం భాగవతం అష్టాదశ పురాణాలు రచించి వేద జ్ఞానాన్ని ఈ ధరిత్రి పై తన శిష్యులకు బోధించిన జ్ఞాన సంపదనుప్రసాదించిన వేద వ్యాసుని జయంతి ఆషాడ పూర్ణిమ సందర్భంగా విద్యా బోధన చేస్తూ ధర్మకార్యాలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు వ్యాస మహర్షి పురస్కారాలను హిందూ ఉపాధ్యాయ సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన బాపట్లలో నిర్వహించారు.ఆ సందర్భంగా ఉపాధ్యాయురాలుగా మరియు ధార్మిక మండలి ధర్మచారిగా,సాధన మండలి అధ్యక్షురాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న బూర్లె అరుణకుమారికి ఈ సత్కారాన్ని అందించారు.మరో ఉపాధ్యాయురాలు మద్దుల నలిని చంద్ర కిషోర్ కు అందించారు.నలిని ఉపాధ్యాయురాలు గానే కాక అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో నిత్యం పాల్గొంటారు.వీరిరువురికి శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతి పూజ్యశ్రీ శివస్వామి (తాళ్లాయపాలెం)వేగిసేన నరేంద్ర శర్మ అవార్డులను అందించారు.ఈ కార్యక్రమంలో అవ్వారు శ్రీనివాసరావు, దేగల మహేష్,డోగుపర్తి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన గొట్టిపాటి లక్ష్మి దంపతులు



దర్శి, మేజర్‌న్యూస్: చిలకలూరిపేటలో జరిగిన శుభ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటిలక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. చిలకలూరిపేటలో హరీష్ ప్రసాంతి దంపతుల కుమార్తె ఓణిల బహుకరణ వేడుకలో పాల్గొని చిరంజీవి శ్రీకని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్ దంపతులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పరపతి సంఘాల ద్వారా రైతులను ఆదుకోవాలి



నగరం, మేజర్‌న్యూస్: సహకార పరపతి సంఘాల ద్వారా రైతులను ఆదుకునేందుకు సంఘాధ్యక్షునితోపాటు కార్యదర్శి చొరవ చూపాలని, రైతన్నలు బయట మార్కెట్లో ఎరువులు కొనే శక్తి లేనందున సొసైటీ ద్వారా అవసరమైన ఎరువులు అందుబాటులోకి తేవాలని మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య సూచించారు. ఆదివారం మండల పరిధిలోని పూడివాడ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన అధ్యక్షులుగా మోర్ల శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శ్రీనివాసరావును అభినందించారు. నూతనంగా సొసైటీ బాధ్యతలు చేపట్టిన మోర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ పరపతి సంఘ సభ్యులకు అండగా వుంటూ సంఘాన్ని అభివృద్ధి పర్చేందుకు కృషి చేస్తానన్నారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ తనపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి కూటమి ప్రభుత్వానికి వన్నె తెస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా సొసైటీ బాధ్యతలు చేపట్టిన మోర్ల శ్రీనివాసరావును పలువురు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు నాగమణి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బాలకోటేశ్వరరావు, టీడీపీ నాయకులు లుక్కా గుడారంకయ్య,పూర్ణయ్య, చింతల వీరయ్య, మట్ట శ్రీనివాసరావు, కార్యదర్శి బుజ్జి, కార్యర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన





నగరం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో ఆస్టర్ రమేష్ హాస్పటల్ 37వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన కన్పించింది. రోగులు అధిక సంఖ్యలో ఉదయం నుంచే బారులు తీరారు. గుండె జబ్బులు, మెదడు, జీర్ణకోశ, ఊపిరితిత్తులు, ఎముకలు, కీళ్ళు, స్త్రీ ప్రసూతి, చిన్నపిల్లలు, నరముల వైద్య నిపుణులు 650 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. రక్తపోటు, సుగరు, బాడీ మాస్ ఇండెక్స్, ఈసీజీ పరీక్షలు వైద్య సిబ్బంది ఉచితంగా చేశారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ సహాయ సహకారాలతో నిర్వహించిన శిబిరాన్ని టీడీపీ సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ సందర్శించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ సెక్రటరీ కరస్పాండెంట్ బుచ్చయ్యచౌదరి, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, నర్రా వెంకటకృష్ణప్రసాద్, ఆస్టర్ రమేష్ హాస్పటల్ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ వై. కార్తీక్‌చౌదరి, భరత్‌కుమార్, ఆయా విభాగాల వైద్యులు అకిఫ్ అహ్మద్‌బేగ్, కిరీట్‌రతన్ నల్లమోతు, బాలభాస్కరరావు, చైతన్య కాట్రగడ్డ, రాకేష్‌కిరణ్ యలవర్తి, దీప్తి కనుగంటి, నీరెన్ రావెల, వసంత దాసరి, అపూర్వ కడియాల, సాయివిఠల్, సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్డ్ సంస్థ వ్యవస్థాపకులు రంజన్‌బాబు జన్మదినోత్సవం




వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: కార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు,దళిత వర్గాల విద్యాప్రదాత డాక్టర్ పి రంజన్ బాబు 78వ జన్మదిన వేడుకలను కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో వేమూరులో అంబేద్కర్ బాలబాట సంస్థ నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రంజన్ బాబు పేరున బాలబాట విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ దళిత వర్గాల పేదలకు విద్య అందించే విషయంలో డాక్టర్ రంజన్ బాబు గారు చూపిన చొరవ ఎంతో అభినందనీయమన్నారు పేద విద్యార్థులు విద్యకు దూరం కాకూడదన్న ఉద్దేశంతోనే కార్డు సంస్థ ద్వారా పేదలకు విద్యను అందించారని గుర్తు చేశారు.ఆయన చూపిన మార్గంలోనే కార్డు సంస్థ దళిత పేద వర్గాలకు సేవ చేస్తుందని తెలియజేశారు కార్యక్రమంలో ఏసీఓ ఏ ఉదయ్ కిరణ్ డిఎంఎస్ సభ్యురాలు ఈ ప్రమీల స్థానిక పాస్టర్ ఏ పాల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక గురువుకు ఘన సత్కారం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: క్రైస్తవ్యం అంటే కేవలం సంఘం మాత్రమే కాకుండా సాక్ష్యం గా నిలవాలని రెవరెండ్ డాక్టర్ లూథర్ రిచర్డ్ సన్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని క్రీస్తు లూథరన్ దేవాలయానికి ఆహ్వానించబడిన వేదాంత కళాశాల విశ్రాంత అధ్యాపకులు రెవరెండ్ డాక్టర్ కొల్లూరి లూథర్ రిచర్డ్ సన్ వాక్య సందేశం అందించారు.మొదటిగా స్థానిక సంఘుంస్థులు కరతాళ ధ్వనులతో ఘనంగా ఆహ్వానించటం జరిగింది.ఈ సందర్భంగా రెవరెండ్ డాక్టర్ కొల్లూరి లూథర్ రిచర్డ్ సన్ సందేశం లో క్రైస్తవ సంఘము ప్రపంచం లో ఘనమైన చారిత్రక నేపథ్యం కలదని అలాంటి సంఘం గొప్ప చారిత్రక నేపథ్యం ఉన్న భట్టిప్రోలు లో స్థాపించ బడడం దేవుని ప్రణాళిక అని,దేవుని పట్ల నమ్మకం కలిగి ఉండాలని అన్నారు.అనంతరం స్థానిక సంఘ కాపరి రెవరెండ్ దాసరి రవీంద్ర వర్మ మాట్లాడుతూ రెవరెండ్ డాక్టర్ కొల్లూరి లూథర్ రిచర్డ్ సన్ వేదాంత అధ్యాపకునిగా ఎంతోమంది నీ గొప్ప కాపరులు గా తీర్చి దిద్దారు అని వారి సేవలు అనిర్వచనీయం అని కొనియాడారు.అనంతరం స్థానిక కాపరి,సంఘ పెద్దలు,స్త్రీల సమాజం వారు శాలువా,జ్ఞాపిక తో దంపతులను సన్మానించారు.

## ఆశ్రమ గోశాలకు శివస్వామి



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: తాళ్ళాయపాలెం పీఠాధిపతి శివ స్వామి బాపట్ల మండలం కొత్త పాలెం లో గల మహర్షి ఆశ్రమ గోశాలను ఆదివారం సందర్శించారు. గోశాల ఆవరణలో ఉన్న దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ గోశాల నిర్వహకులు బాబు నాగేంద్ర కమిటీ సభ్యులు శివ స్వామి ని శాలువాతో సత్కరించి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో మామిడి రాజశేఖర్ పద్మావతి దంపతులు, బూర్ల భాగ్యలక్ష్మి శ్యామలాదేవి శ్రీహరి నారాయణ లక్ష్మి దంపతులు, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు బాల నారాయణ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం



నగరం, మేజర్ న్యూస్ : నగరం 33/11కెవి సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి ఈదుపల్లి ఫీడర్ మరమ్మత్తుల నిమిత్తం రేపు అనగా సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఫీడరు పరిధి లోని ఈదుపల్లి, పూడివాడ, ముత్తుపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నగరం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎండి నాగుల్‌మీరా తెలిపారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల ఆర్థిక సమస్యలు పరిష్కరించాలి: ఏపిటిఎఫ్ డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల ఆర్థిక సమస్యలు పట్టించు కోవడం లేదని ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని ఏపీ డీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. 4 పెండింగ్ డిఏలు గాని, గతంలో ఎన్నడూ లేని విధంగా 2 సంవత్సరాలు అయినప్పటికీ పి.ఆర్.సి, కమిటీ వేయక పోవటం వలన, ఐ.ఆర్ ప్రకటించక పోవటం వలన ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయి ఉన్న, దాచుకున్న సొమ్ము రూ 25,700 కోట్లు ఇప్పటివరకూ చెల్లించనందున తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వెంటనే చెల్లించుటకు చర్యలు తీసుకోకపోతే మరో బి. టి.ఎస్ ఉద్యమానికి పిలుపు నిస్తారని రాష్ట్ర కార్యదర్శి కె. వి. జి. కీర్తి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు బి.వెంకటరావు, గౌరవాధ్యక్షులు ఎ.అమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.లక్ష్మీ నారాయణ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్ కుమార్, ఐ.ఫి.యా కౌన్సిలర్స్ యం. రాఘవ రావు, పి.వి. సుబ్బారావు తదితరులు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లా విద్యా శాఖాధికారి ఎ.కిరణ్ కుమార్ జిల్లాలో నూతనంగా మంజూరు అయిన ఉపాధ్యాయ పోస్ట్ నందు చేరి విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు సకాలంలో చెల్లించుటకు కేడర్ స్ట్రెంగ్త్ సకాలంలో పంపించి, డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్, సిఎఫ్యంయస్ వారి నుండి వచ్చేటట్లు చూడాలని కోరారు.

## ఎస్సీ ఎస్టీల సంక్షేమాన్ని ఎండమావిగా మార్చిన కూటమి ప్రభుత్వం: నీలం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సబ్సిడి ఋణాలు, రిలీఫ్ నిధులు ఇవ్వకుండా దారి మళ్ళించి ఎస్సీ ఎస్టీల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం ఎండమావిగా మార్చిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కూటమి ప్రభుత్వ సుపరిపాలనపై ధ్వజమెత్తారు. ఆదివారం స్థానిక సమితి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ మాల కార్పొరేషన్లకు 341కోట్లు, మాదిగ, రెల్లి కార్పొరేషన్లకు వందల కోట్ల రూపాయలు గత ఆర్థిక సంవత్సరం 2024 - 2025 కేటాయించారేగాని ఒక్క రూపాయి కూడా విడుదలచేయకపోవడమే కూటమి ప్రభుత్వ సుపరిపాలన అన్నారు. మరలా అదే నిధులను ఈ సంవత్సరం 2025 - 2026 మాల, మాదిగ కార్పొరేషన్ల సబ్సిడిగా చూపిస్తూ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. ఈ నోటిఫి కేషన్‌లో కూడా సబ్సిడి ఋణాలు పొందటానికి బి.సిలకు, ఇతర అగ్రకులాలకు 50 సంవత్సరాలు, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 60 సంవత్సరాలు నిర్ణయించడమే కూటమి ప్రభుత్వ సుపరిపాలన అన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 11 పూలే జయంతి రోజున కాపు తదితర అగ్రకులాలలకు బిసిలతో పాటు వేల కోట్ల రూపాయలు సబ్సిడి ఋణాలు పంపిణీచేసి ఎస్సీ, ఎస్టీల నోళ్ళు కొట్టడమే సుపరిపాలన అన్నారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగినా ఎస్సీ, ఎస్టీ కేసులు కట్టకుండా, ఒక వేల కేసులు కట్టినా మహిళలచే బాదితులపై కౌంటర్ కేసులు కట్టడమే కూటమి ప్రభుత్వ సుపరిపాలన అని నీలం ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, గోగులమూడి రంజిత్, దేవరపల్లి గోపి పాల్గొన్నారు.

## విద్యార్థికి చేయూతగా పర్చూరు రోటరీ



పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జాగర్లమూడి గ్రామంలో రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థి కొడవటి పవన్ కుమార్ చదువు నిమిత్తం కొల్లా సాంబశివరావు సహకారంతో 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ మాట్లాడుతూ పేద విద్యార్థికి చదువు నిమిత్తం సాయం చేసేందుకు దాత కొల్లా సాంబశివరావు ముందుకు రావడం అభినందనీయమ న్నారు. సమాజంలో చదువుపై ఆసక్తి కలిగి ఉన్న నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు అనేకమంది ఉన్నారని వారి ఆర్థిక ఇబ్బందులకు దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, సభ్యులు పంబి సదానంద రెడ్డి, రావి సతీష్ బాబు, కోడూరి సుబ్రహ్మణ్య చారి, కారుమూడి సుబ్బారెడ్డి, పవన్ కుమార్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పొదిలికొండపల్లె జడ్పీ విద్యార్థిని నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో చదువుతున్న షేక్ రిహానా నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైంది. గత సంవత్సరం 8.వ తరగతి చదువుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష వ్రాయడానికి హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి.పిచ్చయ్య గైడెన్స్, ఆర్థిక సహాయంతో నమోదు చేయడం జరిగింది. ఈ పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్, పరీక్ష ఫీజులను తదితర విషయాలను హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ పిచ్చయ్య ఆర్థిక సహకారం అందించారు. 10మంది విద్యార్థులను పరీక్షకు ప్రిపేర్ చేశారు. పాఠశాల మ్యాథ్స్ టీచర్ ధనార్జునరెడ్డి, సైన్స్ టీచర్లు వరలక్ష్మి, రమాదేవి, ఇంగ్లీష్ టీచర్ నాగరాజు, సోషల్ ప్రమీల తదితరులు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ స్కాలర్షిప్ ఎంపికైన షేక్ రిహానను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎమ్మెల్యే బూచేపల్లిని సన్మానించిన భీమని



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల వైసీపీ పార్టీ మండల కమిటిలో సెక్రటరీగా భీమని సుబ్బారావుని నియమించిన సందర్భంగా దర్శి శాసనసభ్యులు, వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ భీమిరెడ్డి నాగమల్లేశ్వరరెడ్డి, మాజీ శ్రీ గుంటిగంగా భవాని దేవస్థానం చైర్మన్ కటాకంశెట్టి శ్రీనివాసరావు, మాజీ మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు పునురి చిన్న దేవదానం, మండల సీనియర్ వైసీపీ నాయకులు గూడా గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు అందజేత



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రోటరీ ఆధ్వర్యంలో క్లబ్ సేవా కార్యక్రమాలలో భాగంగా వేటపాలెం మండలం దేశాయిపేట నీలకంఠపురంలోని సత్రం మల్లేశ్వరరావు అనాధ వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా బియ్యం పప్పు దినుసులతో పాటు, వివిధ సామాగ్రిని ప్రతినిధులు చేతుల మీదగా అందించారు. సామాజికసేవలో రోటరీ ముందుంటుందని పేదలకు సేవ చేయాలని ఆలోచనతో క్లబ్ సభ్యులు నిరంతరం పనిచేస్తారని చెప్పారు. వృద్ధాశ్రమాన్ని చక్కగా నిర్వహిస్తున్నందుకు కమిటీ వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ జాలాది కృష్ణమూర్తి, తిరుమలశెట్టి లక్ష్మి ప్రతాప్, పోలుదాసు రామకృష్ణ, బి.హేమంత్ కుమార్, గుర్రం రాఘవరావు, డి.వి.సురేష్, డా.బాబూరావు, యం.శ్రీనివాసరావు, వీరాంజనేయులు, సత్రం మల్లేశ్వరరావు, గుత్తి విశ్వేశ్వరరావు, కమిటీ సభ్యులు, వృద్ధులు పాల్గొన్నారు.



## టిడిపి నేత కంకణాల మురళి కుటుంబానికి చేయూత

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగమూరు గ్రామంలో టిడిపి కార్యకర్త కంకణాల.మురళి గుండెపోటుతో మృతిచెందారు. ఈ సందర్భంగా ఆదివారం మంగమూరులో మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మండల టిడిపి మాజీ అధ్యక్షులు నల్లూరి నారాయణరావు, ఎన్ఎస్‌పిడిసి సంఘం అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు తదితరులు గ్రామ టిడిపి తరపున మురళి మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మురళి మృతికి వారు ఈ సందర్భంగా ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కంకణాల గోపి కృష్ణ, టిడిపి నాయకులు కొండ సింగ్ రాజు, పైడి యుగంధర్, పరసు బుజ్జి, పి.తిరుపతి స్వామి తదితరులు పాల్గొని మురళీకి ఘన నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## పోలేరమ్మ తిరునాళ్ళలో కృష్ణ కిషోర్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో జరిగిన పోలేరమ్మ తిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, గ్రామస్తులు కృష్ణ కిషోర్‌కి పూలమాల శాలువాలు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాలఈశ్వరయ్య, నంది శ్రీను, అంబవరం శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు 1995-1999 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల్లో నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు 26 సంవత్సరాల తర్వాత కలసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఆనాడు చదువుతున్న రోజుల్లో జరిగిన సన్నివేశాలను ఒక్కసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి సోషల్ ఉపాధ్యాయులు సానికొమ్ము బలరాం రెడ్డి, సైన్స్ మాస్టారు రామ సుబ్బారెడ్డి, సైన్సు మాస్టారు అనంతరెడ్డి, ప్రసూనాంబ ఇప్పటి స్కూల్ మాస్టర్ లు రాయళ్ళ సుబ్బారావు నరసింహారావు, రాయళ్ళ శ్రీను, బ్రహ్మయ్య, ఈ.వెంకటరామయ్య, నాలి వెంకటయ్యలను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు రూ.17వేలు విలువగల ప్రింటర్ ని వారి సొంత నిధులతో పాఠశాలకు బహుకరించారు. మన పాఠశాలను అభివృద్ధి చేసేందుకు పూర్వ విద్యార్థులు పాఠశాలకు ప్రింటర్ను అందజేసినందుకు పాఠశాల ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాలి హరికృష్ణ, కస్తాల బాలాజీ, భూమిరెడ్డి కృష్ణారెడ్డి, ఊట సుబ్బారెడ్డి, ఎస్.కె.సుభాని, రామకృష్ణారెడ్డి, ఆదిలక్ష్మి, పెద్దిరెడ్డి, ఆకుమల్ల మోహనాచారి, ఎలిక తిరుపతయ్య, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## నేడు నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రుల పర్యటన



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని కురిచేడు మండలం, కల్లూరు గ్రామంలో సోమవారం రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. 33/11 కెవి 3 కోట్ల 80 లక్షలతో విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేస్తారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. 33 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమాలలో పాల్గొంటారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాలవీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి,ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు హాజరవుతారని టిడిపి నేతలు తెలిపారు. దర్శి నియోజకవర్గంలోని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికారులు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు.



## తితిదే దేవస్థానానికి పదిన్నర టన్నుల కూరగాయలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం వద్ద నుండి తిరుమల తిరుపతి దేవస్థానం నిత్యాన్నదానంకు 10:30 టన్నుల కూరగాయలను ఆదివారం లారీ ద్వారా తిరుమల తిరుపతికి పంపించారు. ఈ సందర్భంగా కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా మాట్లాడుతూ తిరుమల తిరుపతిలో జరిగే నిత్యాన్నదానంకు స్వామివారి అనుగ్రహ దాతలు కళావతి పుత్ర కాలంగి వీర




వెంకట పాండురంగారావు,వారి సోదరి పెనుగొండ సుగుణ(భట్టిప్రోలు)వారు ఈ కూరగాయలను పంపించడం జరిగిందని సాయిబాబా తెలిపారు. ముందుగా దేవస్థానం వద్ద శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కూరగాయల వాహనం ముందు టెంకాయలు కొట్టి వాహనాన్ని తిరుపతికి సాగనంపారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం మండల ధర్మచారి అరుణ కుమారి, బాలగోపాల భజన మండలి,శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి వారు గోవింద నామాలతో కోలాటాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు-అద్దెపల్లి ఆర్యవైశ్య మహిళలు సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# కుళ్ళు కుతంత్రాలకు కేరాఫ్ వైసిపి: ఎమ్మెల్యే కందుల

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పొదిలి మండలంలోని ఈగలపాడు గ్రామం, చిదంబరంపల్లి గ్రామం, గొల్లపల్లి గ్రామం, సూదనగుంట, రామాపురం, గురుగుపాడు, అక్కచెరువు గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. చిదంబరంపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యం పాలైన మాలపాటి నారాయణ రెడ్డిని పరామర్శించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెడలి పాంప్లెట్లు పంచి బూత్ ఇన్చార్జిలతో మై టిడిపి యాప్‌లో ఆ కుటుంబాల వివరాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి పదవులు వేల రూపాయలు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు, కిడ్నీ కాలేయం తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10వే





లు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలుగా మొత్తంగా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీ అయినటు వంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని అన్నారు. యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పోలీస్ శాఖలు నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతు న్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు. గత వైసిపి పాలకులు పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, ఇంకా 4000 కోట్లు ఖర్చు చేస్తేనే ఆ ప్రాజెక్టు పూర్తి అవుతుందని త్వరలోనే ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తామని అన్నారు. త్వరలోనే ప్రత్యేక మార్కాపురం జిల్లా సకారం చేస్తామని అన్నారు. టిడిపి శ్రేణులు వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిపి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు: ఎమ్మెల్యే ఆనందబాబు





వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందిస్తూ రాష్ట్రంలో సుపరిపాలన అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనందబాబు తెలియజేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెరవలిపాలెం,పెరవలి గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్న విధానం గురించి కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం పని చేస్తుందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ఆనందబాబు తో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి,వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్, జొన్నలగడ్డ విజయబాబు,డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ దండే వెంకట సుబ్బారావు,పిఏసిఎస్ అధ్యక్షులు ఉక్కుర్తి నాగేశ్వరరావు (నాగయ్య)దాది లక్ష్మణరావు,ప్రసాదం బసవయ్య,బండారు సూరిబాబు, కంచి సీతారామయ్య, దాసరి చిన్న,మాజీ సర్పంచ్ పుసులూరు సాంబశివరావు,మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, వేల్పుల రవి ప్రసాద్, శివకృష్ణ,పోకూరి మేరీ వర్ధిని ,నీటి సంఘాల అధ్యక్షులు చవ్వాకుల లీలా కృష్ణమూర్తి, శేషగిరిరావు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా సీఎం సహాయనిధి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 46 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన రూ 40,05,874 విలువగల చెక్కులను ఎమ్మెల్యే మాలకొండయ్య చేతులు మీదగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రికి, చీరాల శాసనసభ్యులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి తలమానికంగా సూపరిపాలన: బొమ్మిడి రామకృష్ణ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకొని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరుడు శివపసాద్ ఆదేశాల మేరకు అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొమ్మిడి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం నిజాంపట్నం పంచాయతీ



గోకర్ణమఠం గ్రామం 149వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మిడి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో జరిగిన ప్రభుత్వ పథకాలు అమలు గురించి ప్రజలకు వివరించారు. ఇంకా గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చట్టపరంగా, న్యాయపరంగా ఉంటే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా చూస్తానన్నారు. కార్యక్రమంలో బోట్ యూనియన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నరసింహామూర్తి నాయుడు, గోకర్ణ మఠం గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.




## రోటరీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి 2025-26 నూతన సంవత్సర కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. శ్రీ వాసవి కల్యాణ మండపం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ 3150 జిల్లా గవర్నర్ డాక్టర్ ఎస్ వి రాంప్రసాద్ హాజరయ్యారు. అనంతరం రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి 2025-26 నూతన సంవత్సర కార్యవర్గం అధ్యక్ష కార్యదర్శులుగా బాచిన శివధర పూర్ణ చంద్రరావు, అళహరి హరిప్రసాద్, కోశాధికారిగా చామర్తి వెంకట గురుశేఖర్ చేత ముఖ్య రోటరీ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రోటరీ గవర్నర్ రాంప్రసాద్ మాట్లాడుతూ ఎక్కువ సేవా కార్యక్రమాలు చేసి గత కార్యవర్గం జిల్లా స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిచిందన్నారు. రొటేరియన్ కాకర్ల వెంకటేశ్వర్లు ఆర్థిక సౌజన్యంతో నాగన్నపాలెం గ్రామ షిరిడి సాయి రిజిస్టర్డ్ సహకార సంస్థకు 25000/- విలువైన కుట్టు మిషన్ గవర్నర్ ద్వారా అందించారు. తాజా మాజీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అధ్యక్షత వహించిన ఈ సభలో సహాయ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, డిస్ట్రిక్ట్ సెక్రటరీ కొల్లా సింగారావు, మాజీ సెక్రటరీ చుండూరి మురళీ సుధాకర రావు, మాజీ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య), షేక్ మహమ్మద్ రఫీ, పంచాగ్నుల ఉదయభాస్కర్, డాక్టర్ చదలవాడ ఫణిం ద్రబాబు, సందిరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని మురళీ కృష్ణ, అద్దంకి లేవి ప్రసాద్, పి ఎల్ వి నరసింహారావు, ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, సంకా బాబు, పువ్వాడ రామ కోటేశ్వరరావు, దివాకర దత్తు, ఊటుకూరు రామకోటేశ్వరావు, అన్నంగి సుబ్బారావు, గార్లపాటి శ్రీనివాసరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, పెంట్యాల గంగా ధరరావు, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, కరి రామ య్య, అంజాద్ భాషా, అళహరి సుబ్బారావు, నర్రా శ్రీలక్ష్మి, కృష్ణ వేణి, కొల్లా భువనేశ్వరి, స్నేహలత, సుధారాణి పాల్గొన్నారు.



# సేవలు విస్తృతం చేద్దాం

## ఐక్యతతో పెద్దలు సంఘానికి అండగా నిలవాలి

### కమ్మవారి సేవా సమాఖ్య రాష్ట్రస్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ పిలుపు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : కమ్మవారి సేవా సమాఖ్య ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు విస్తృతం చేసేందుకు ప్రతీ ఒక్క కమ్మ సామాజిక మేధావులు పెద్దలు ముందుకురావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. విజయవాడ గురునానాక్ కాలనీలోని ఫన్ టైమ్స్ రిక్రియేషన్ సెంటర్లో ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశానికి రాష్ట్రావ్యాపితంగా అన్ని జిల్లాల నుండి సభ్యులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మండవ రమ సంధానకర్తగా వ్యవహారించారు. కార్యక్రమానికి కమ్మవారి సేవా సమాఖ్య గౌరవ అధ్యక్షులు డాక్టర్ గన్ని భాస్కరరావు సభా అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ చాలా వరకు ఐక్యత లేకపోవడం వల్ల అనేక కార్యక్రమాలు చేయటానికి సాధ్యపడటం లేదని, పెద్దలు సభ్యుల సహకారంతో ఆర్థికంగా నిధి సేకరణ చేసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమాలు జరిపేటప్పుడు అనేక సమస్యలు, సవాళ్లు ఎదురైనప్పటికీ కమ్మవారి సేవా సమాఖ్య ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సమాయత్తం అయ్యేందుకు ఈ సమావేశం దోహదపడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కేవలం కమ్మ కులానికే కాకుండా ఇతర వర్గాలలోని పేదలను గుర్తించి వారికి విద్య ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో అమరావతిలో రాష్ట్రస్థాయి కమ్మ భవన్ కార్యాలయ నిర్మాణానికి, డిజిటల్, భౌతిక గ్రంథాలయాలు ఏర్పాటు కోసం సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు. దీనితో పాటు విద్యా ఉద్యోగ సలహాలు హాస్టల్ వసతులు కల్పించే సేవా బృందంతో పాటు పోటీ వైద్య ఆర్థిక సహాయం అవసరమైన వారికి వేగవంతంగా అందించడం ముఖ్య ఉద్దేశంగా ఉండాలని పేర్కొన్నారు. ఇంకా అనేక కార్యక్రమాలు ముమ్ముందు కమ్మవారి సేవా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించేందుకు సభ్యుల సహకారం ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. గూడూరు సత్యనారాయణ, సూరపనేని స్వరూప రాణి, మందలపు జగదీష్, గుమ్మడి రామకృష్ణ, కనకమెడల శ్రీనివాస చక్రవర్తి, బొర్రా గాంధీ, జీవి రాయుడు, సామినేని కోటేశ్వరరావు, నల్లూరి చలపతిరావు, కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి బీసీ సెల్ మండల అధ్యక్షులుగా పాలూరి



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: వైసీపీ బిసి సెల్ మండల అధ్యక్షునిగా గనివానిపాడుకు చెందిన సర్పంచ్ పాలూరి లక్ష్మి సాంబా భర్త పాలూరి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకముతో ఈ పదవి ఇప్పించినందుకు జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్‌అన్నా రాంబాబుకు, మార్కాపురం, కంభం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట్ రెడ్డి,ఉడుముల శ్రీనివాస్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరియు యువ నాయకులు అన్న కృష్ణ చైతన్యకి, ఎంపీపీ ఎం మురళి కృష్ణ, వైస్ ఎంపీపీ మెట్టు వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ ఎ.ఏడుకొండలు, మండల నాయకులు అందరికీ ధన్యవాదములు తెలిపారు.

## కరపత్రం ఆవిష్కరణ




చీమకుర్తి, మేజర్‌న్యూస్: కుల నిర్మూలనా పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షుడు దుడ్డు ప్రభాకర్‌ను విడుదల చేయాలని జూలై 19 శనివారం ఉదయం 10 గంటల నుండి ఒంగోలు అంబేద్కర్ భవన్ జరుగు రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని, ఈసదస్సుకు ముఖ్యఅతిథిగా జస్టిస్ కె.చంద్ర కుమార హాజరు అవుతారు. ఈసందర్భంగాచీమకుర్తి పోలీసుస్టేషన్ దగ్గర అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో కె.యన్.పి.యస్ చీమకుర్తి మండల అధ్యక్ష కార్యదర్శులు ఆరెతోటి రాంబాబు, పులగుర కొండలు, గంటెనపల్లి పోతురాజు, రావూరి అంకారావు, పొత్తూరి శ్రీను, హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీగంగమ్మ తల్లి జాతర

### – పోటెత్తిన భక్తజనం –

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఓవైపు భీకరాకారంలో గంగమ్మరూపం, మరో వైపు భక్తిపారవశ్యంతో, గంగమ్మ నామస్మరణతో, విద్యుత్ అలంకరణలతో, డప్పు శబ్దాలతో, భక్తకోటికి తన్మయత్వంతో కడవకుదురు గ్రామంలో యదవ రాజుల శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర మహెూత్సవం అత్యంత వైభవంగా కనులపండుగగా జరిగింది. గత దశాబ్దాలుగా యదవ వంశస్థుల ఆధ్వర్యంలో అత్యంత వేడుకగా సాంప్రదాయ పద్ధతిలో నిర్వహిస్తున్న శ్రీ గంగమ్మ తల్లి జాతరలో పూజారి వెంపరాల హైమరావు ఆధ్వర్యంలో గంగమ్మ మూలవిరాట్ కు విశేష అభిషేక పూజలు, మహా నైవేద్యసమర్పణ శాస్త్రయోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో నక్కల ముత్తయ్య, కోండేపి వెంకటేశ్వర్లు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు చీమకుర్తిలో సుపరిపాలన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి స్వామి, ఎమ్మెల్యే బిఎన్ హాజరు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని రాంనగర్‌లో 14 & 15 వార్డులలో 14వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటలకు " సుపరిపాలన తొలిఅడుగు" కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి డోల బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే బి ఎం విజయ్ కుమార్ హాజరుకానున్నారని, కావున కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరై విజయవంతం చేయాలని పట్టణ టిడిపి అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# సిద్దు వెంకట సుబ్బారావుకు ఐరావతం జాతీయ అవార్డు

### వరంగల్లో అవార్డును అందుకున్న సుబ్బారావు - పలువురు ప్రముఖుల అభినందనలు



పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని ముప్పవరం గ్రామానికి చెందిన సిద్దు వెంకట సుబ్బారావు విశ్వకర్మ సిద్దు సేవా సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా రంగంలో చేస్తున్న విశేష కృషిని గుర్తించి తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వరంగల్ ఆధ్వర్యంలో ఐరావతం జాతీయ అవార్డును అందుకున్నారు. వరంగల్‌లో ఆదివారం జరిగిన తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డు వేడుకలలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అండ్ సోషల్ వర్కర్ స్వర్ణలత వడ్డే రాజు, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ మంజుల మదరం, ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ మాచవరం గౌరీశంకర్ చేతులు మీదగా సిద్దు వెంకట సుబ్బారావు స్వర్ణ ఐరావతం అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో వరుసగా మూడోసారి అవార్డు తీసుకోవడం పట్ల సిద్ధి వెంకట సుబ్బారావు ఆనందం వ్యక్తం చేశారు. సమాజ సేవలో తనకు సహాయ సహకారాలు అందజేస్తున్న అందరికీ సుబ్బారావు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో సిద్ధి వెంకట సుబ్బారావు సామాజిక సేవను గుర్తించి విశ్వకర్మ లెజెండ్ అవార్డు, స్వర్ణ నంది పురస్కారంలను అందుకున్నారు. సుబ్బారావుకు ఐరావతం అవార్డు రావడంతో మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, సంఘీయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## 2029లో జగన్‌ను సీఎం చేయడమే ధ్యేయం



పొదిలి, మేజర్‌న్యూస్: 2029 లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేయడమే తన ధ్యేయమని నగర పంచాయతీ అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలుగా నియమితులైన కాటూరి లక్ష్మి అన్నారు. తనకు పదవి వచ్చేందుకు కృషిచేసిన మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అన్నా వెంకట రాంబాబు నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి గొలమారెడ్డి చెన్నారెడ్డిలను ఆదివారం ఆమెతో పాటు కాటూరి అశోక్ శేఖర్, రబ్బానిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పూలమాలు వేసి ఘనంగా సత్కరించారు.

# జనసేన ఆత్మీయ సమావేశం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపేట పంచాయతీలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం ఆదివారం కొత్తపేటలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం జరిగింది. చీరాల నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా తన్నీరు ప్రసాద్ నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. కొత్తపేట పంచాయతీ ఆఫీస్ దగ్గరలో జనసేన పార్టీ ఆఫీస్‌ని త్వరలో ప్రారంభిస్తామని జనసేనపార్టీని మరింత బలోపేతం చేస్తామని ఆదిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలియజేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, వేటపాలెం జనసేన పార్టీ మండల అధ్యక్షులు మార్కండే యులు, చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు జనసేనపార్టీ సీనియర్ నాయకులు మామిడాల శ్రీనివాసరావు, జనసేన పార్టీ పట్టణ నాయకులు అనుమకొండ కిషోర్, జిల్లా ప్రోగ్రాం కమిటీ నెంబర్ పాలవలస శ్రీనివాస్, అడ్వకేట్ కస్తూరి, కనపర్తి రామారావు, ఆంధ్ర సెంట్రల్ జోన్ కమిటీ మెంబర్ తోట రాజ్ కుమార్, లక్కాకుల నాగేశ్వరరావు, ఎరిచర్ల అశోక్‌కుమార్, ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యురాలు లక్కాకుల లక్ష్మి, ఎం.వీరమ్మ, అరుణ, జనసేన పార్టీ యువత వీర మహిళలు, కొత్తపేట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్‌పర్సన్ 'మన్నం'కు అభినందనలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మద్దిపాడు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించనున్న మన్నం రాజేశ్వరీ ప్రసాద్‌లను ఆదివారం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలతో శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. వారిలో ఒంగోలు, సిపిఐ పార్టీ తరపున యు..ప్రకాశరావు, చీమకుర్తి నుండి పరాంకుశం శ్రీనివాస మూర్తి, షేక్ ఖాదర్‌వలి, జిహనుమంత రావు, శివారెడ్డి తదితరులు ఉన్నారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## జనజాతరలా ఏలూరి ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

**మొదటి పేజీ తరువాయి** మండల పార్టీ అధ్యక్షులు షేక్ శంషుద్దీన్, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కొల్లా నరేంద్ర కుమార్, రాజాలు మాట్లాడారు. లక్ష మందికి కంటి వైద్య శస్త్రచికిత్సలే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలను ప్రారంభించారని తెలిపారు. నిరంతర ప్రజా సేవకుడిగా ప్రజలకు వైద్యం అందిస్తూ వైద్య ప్రదాతగా నిలుస్తున్నారని కొనియాడారు. రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యే ఏలూరి ప్రతినిత్యం ప్రజల కోసం సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చేరువయ్యారని కొనియాడారు. ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే ఏలూరి హ్యాట్రిక్ విజేతగా నిలిచారని, ప్రతినిత్యం ప్రజలు రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పొగాకు రైతుల కోసం గత మూడు నెలలుగా అహర్నిశలు శ్రమిస్తూ రైతాంగానికి అండగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగులపాలెం సర్పంచ్ దాసి సుధారాణి కిరణ్, ఉప సర్పంచ్ రాముడు ,పర్చూర్ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు శేఖర్‌బాబు, కారుమంచి కృష్ణ, షేక్ హుస్సేన్, కాపు రవిచంద్ర, కోరిటాల సురేష్, కుల్ల శ్రీనివాసరావు, కొల్లారామయ్య, కృష్ణ అప్పలనేని నరేంద్ర, వెంకట్, శ్రీరామ్ సుబ్బారావు, శ్రీధర్, ఆంజనేయులు, కృష్ణ, ఖాజావలి, నాగులపాలెం గ్రామ అధ్యక్షులు సురేష్‌కృష్ణ పాల్గొన్నారు.

## హోరాహోరీగా ముగిసిన బ్యాడ్మింటన్ పోటీలు

**మొదటి పేజీ తరువాయి** రాహుల్, శశి, రన్నర్స్‌గా కిరణ్, విజయ్ నిలిచారు. అండర్-19 మిక్సడ్ డబుల్స్ విజేతలుగా హర్షిత్‌సాయి, వినూత్న, రన్నర్స్ రిషి, యశస్విని నిలిచారు. అండర్-17 బాలికలు సింగల్స్ ఎస్.కె రబియా, రన్నర్‌గా భువనశ్రీ నిలిచారు. డబుల్స్‌లో భువనశ్రీ హర్షిత విజేతలుగా, రన్నర్స్‌గా సహస్ర, ఎస్విత నిలిచారు. అండర్-19 బాలికల సింగిల్స్‌లో హర్షిణి విజేతగా, రన్నర్ ప్రహర్షత, డబుల్స్‌లో ప్రహర్షిత, భువనశ్రీ విజేతలుగా, రన్నర్స్‌గా హర్షిణి, మిధి నిలిచారు. విమెన్ సింగిల్స్‌లో డిఆర్ శర్వాణి, రన్నర్‌గా కమల నిలిచారు. విమెన్ డబుల్స్‌లో విన్నర్స్‌గా డి.ఆర్.కమల, డి.ఆర్.శర్వాణి నిలిచారు. రన్నర్స్‌గా శిల్ప, రజని నిలిచారని లార్డ్‌కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమి ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళీకృష్ణ తెలియజేశారు. విజేతలకు అద్దంకి మురళీకృష్ణ ట్రోఫీలు అందజేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్ రెడ్డి కార్యదర్శి పి.విజయ్‌కృష్ణ రఘు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సబ్‌స్టేషన్‌కు మంత్రుల శంకుస్థాపన



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గార్లపేట రోడ్డులో 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి సోమవారం శంఖుస్థాపన కార్యక్రమానికి హాజరవుతు న్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. ఆదివారం విద్యుత్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లుతో కలిసి ఎమ్మెల్యే విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన స్థలాన్ని పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు .ఈ సంధర్భంగా మాట్లాడుతూ 380.00 లక్షలతో సబ్ స్టేషన్ ఏర్పాటుతో కనిగిరి మున్సిపాలిటీ, పరిశ్రమలకు, జగనన్న కాలనీ తదితర ప్రాంతాలకు విద్యుత్ లో వోల్టేజ్ సమస్య తీరుతుందని చెప్పారు. టౌన్‌లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ మీద లోడ్ తగ్గుతుందని తద్వారా మున్సిపాలిటీ పరిధిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈ ఉమా కాంత్, ఏఈ పవన్ కుమార్, టీడీపి సీనియర్ నాయకులు గాయం తిరుపతిరెడ్డి ఉన్నారు.

# కరవాది ప్రభుత్వ ఆసుప్రతిలో వైద్యసేవలు భేష్

**- జిల్లాలో 5వ స్థానంలో నిలిచిన ఆసుపత్రి - బదిలీపై వెళుతున్న ఏఎన్ఎంలకు ఘన వీడ్కోలు**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ వైద్యసేవలు ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో సమిష్టిగా కృషి చేస్తున్నట్లు కరవాది ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ సుందర్ ప్రసాద్ తెలిపారు. జిల్లాలోనే కరవాది పిహెచ్‌సి 5వ స్థానంలో నిలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. వైద్యశాలలో ఆశా డేను నిర్వహించారు. బదిలీపై వెళుతున్న ఏఎన్ఎంలకు వైద్యులు సుందర్ ప్రసాద్ సారథ్యంలో సహచర సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు వెంటక రామయ్య, సర్పంచ్ కోటేశ్వరరావు, సెక్రటరీ పూర్ణ, లక్ష్మీ నారాయణ, కృష్ణారావులతో పాటు పలువురు హాజరైయ్యారు. హాజరైన అతిథులు డాక్టర్ సుందర్ ప్రసాద్ వైద్య సేవలను అభినందించారు. ఈ సందర్భంగా డా. సుందర్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పెద్దలు సహకారంతో ఆసుప్రతిని ఇంకా అభివృద్ధి చేసుకుంటున్నామని పేర్కొన్నారు. దాతల సహకారం మరెవలేనిదని కొనియాడారు. గ్రామ పెద్దలు లక్ష్మీ నారాయణ రూ లక్షా 80 వేలు, సిరిగిరి కృష్ణ రూ 70 వేలు, మా సీనియర్ రూ 25 వేలు ఇచ్చిన నగదు ప్రోత్సాహంతో ఆసుప్రతిలో మీటింగ్ హాల్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**బూచేపల్లి కమలాకర్ రెడ్డికి ఘన నివాళులు - 1600 మందికి ఉచిత వైద్య పరీక్షలు**

**వారిలో 650 మందికి కంటి ఆపరేషన్లు - 5 వేల మందికి అన్నదానం**





చీమకుర్తి, మేజరన్యూస్: బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సినీ హీరో, నిర్మాత స్వర్గీయ బూచేపల్లి కమలాకర్ రెడ్డి 13వ వర్ధంతిని పురస్కరించుకొని గుంటూరు పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి,జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేషస్పందన లభించింది. తొలుత శ్రీ బూచేపల్లి కమలాకర్ రెడ్డి పార్కులో కమలాకర్ రెడ్డి స్మృతి ఘాట్ వద్ద జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే డాక్టర్.బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి ఘన నివాళులర్పించారు. అనంతరం బూచేపల్లి కళ్యాణమండపంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో 1600 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వారిలో 450 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని శంకర్ నేత్రాలయ డాక్టర్లు నిర్ధారించారు. ఆపరేషన్లు అవసరమైన వారికి బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని బూచేపల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ,డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి హాజరైన సుమారు 5 వేల మందికి బూచేపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మేరుగ నాగార్జున, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు ఇంచార్జ్ చుండూరు రవి, మార్కాపురం ఇంచార్జ్ అన్నా రాంబాబు, కనిగిరి ఇంచార్జ్ దద్దాల నారాయణ,ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, డాక్టర్ బి జవహర్, డాక్టర్ వెంకటేశ్వర్లు,జడ్పిటిసి వేమ శ్రీనివాసులు మరియు వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూచేపల్లి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పేర్నమిట్టలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే విజయ్‌కుమార్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని పేర్నమిట్ట 40వ డివిజన్ క్రిస్టియన్ పాలెం లో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్ర˜మంలో ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే బిఎం విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కర పత్రాలను ప్రజలకు అందిస్తూ వారి సమస్యల గురించి ఎమ్మెల్యే విజయ్ కుమార్ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కందుకూరి బాబు, మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, కార్పొరేటర్ తెళ్ళ చంద్రశేఖర్, క్లస్టర్ ఇంచార్జి పత్తిపాటి వెంకటేశ్వర్లు, తేళ్ళ చిన్న, వివరం గోవింద్, అట్లూరి బ్రహ్మయ్య, సిరిపురపు కృష్ణ చైతన్య, దాసరి కోటేశ్వరరావు, వాసేపల్లి వెంకటేశ్వర్లు రెడ్డి, కరిచేటి శ్రీనివాసరావు, కైలా శ్రీనివాసరావు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
14 జులై 2025



# ఆనికాళ్ళపల్లెలో 'సుపరిపాలనలో తొలిఅడుగు'



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆనికాళ్ళపల్లె గ్రామపంచాయతీలో అభివృద్ధి సంక్షేమంపై ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలమేరకు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య సూచనలతో ఆదివారం సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం క్లస్టర్ యూనిట్ ఇంచార్జి, ప్రముఖ ఆర్‌యంపి వైద్యులు డాక్టర్ షేక్ అక్బర్, పంచాయతీ టిడిపి అధ్యక్షుడు యడవల్లి నారాయణరెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని మూడుగ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజలకు అధికారం చేపట్టిన తరువాత అమలుచేసిన సంక్షేమపథకాలు అదే విధంగా ఎన్నికల హామీల అమలు తదితర విషయాలపై టిడిపి అధిష్టానం అందజేసిన కరపత్రాలు ప్రజలకు అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అక్బర్, వై.నారాయణరెడ్డి, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, షేక్ ఖాజావలి, రహిమాన్, మౌలాలి, పలువురు స్థానిక కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## లారెన్స్ జయకుమార్ పదవీ విరమణలో కృష్ణ కిషోర్ రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నరవ రోడ్డులోని ఎంబీర్ ఫంక్షన్ హాల్‌లో పట్టణంలోని సీసీ ఎయిడెడ్ ప్రైమరీ స్కూల్‌లో ప్రధాన ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించిన వేముల లారెన్స్ జయకుమార్ పదవీ విరమణ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు టీడీపీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లారెన్స్ జయరాజ్ దంపతులకు పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, గిద్దలూరు మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కావడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: మాజీ ఎమ్మెల్యే కదిరి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సుపరిపాలన తొలి అడుగు పేరుతో ఇంటింటికి తిరిగి ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఎండగడదామని కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. ఆదివారం భీమిలి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం వైసీపీ ఇంచార్జ్ ,విజయనగరం జడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో సంబంధించిన క్యూ ఆర్ కోడ్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ ఎన్నికల హామీలు నెరవేర్చకుండా ఏ విధంగా కూటమి నాయకులు ప్రజలను మోసం చేస్తున్నారో స్కాన్ చేసి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. జగన్ పెట్టిన చాలా పథకాలను కూటమి ప్రభుత్వం ఆపేసిందని అలాగే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి కూటమి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. రాష్ట్రంలో పింఛన్ల సంఖ్యను తగ్గించి రూ.4వేలు ఇస్తూ గొప్పలు చెప్పుకుంటున్నారని తెలిపారు. జగన్ పర్యటనలకు వస్తున్న జనాన్ని చూసి కూటమి నాయకులు ఓర్వలేకపోతున్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, ధర్మ శ్రీ, జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు కేకే రాజు, భీమిలి నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



బల్లికురవ, మేజర్‌న్యూస్: స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం నరసరావుపేట తేజ నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బల్లికురవ, గుంటుపల్లి, కొత్తపాలెం, నక్కబొక్కలపాడు, చెన్నుపల్లి, అంబడిపూడి, కొమ్మినేనివారిపాలెం, కొణిదెన గ్రామాలకు చెందిన 400 మందికి పైగా రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. గ్రామీణ ప్రాంతాలపై తనకు ఉన్న మమకారంతో తేజ నర్సింగ్ హెూమ్ అధినేత బొట్ల రఘు ప్రసాద్ ప్రతిఏటా ఎంపిక చేసుకున్న గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు తానున్నానంటూ భరోసా కల్పిస్తుంటారు. ఈ వైద్య శిబిరాలలో లక్షలాది రూపాయల ఔషధాలు ఉచితంగా పంపిణీ చేయడం ఆయన ప్రత్యేకత. హస్తవాసి గల వైద్యునిగా పేరు ఉండటంతో ఆయన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే వైద్య శిబిరాలకు అధికంగా వృద్ధులు, మహిళలు హాజరవుతుంటారు. ఆదివారం నిర్వహించిన పరీక్షలలో 300 మందికి తానొక్కడే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రసూతి వైద్య నిపుణురాలు బొట్ల పార్వతి, జనరల్ మెడిసిన్ వైద్యులు రంగతేజ, స్త్రీల వ్యాధులు, సంతాన, సాఫల్యత వైద్య నిపుణురాలు, లాప్రోస్కోపిక్ సర్జన్ శ్రావణీలు, రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు అనంతరం రోగులకు లక్షన్నర రూపాయలు విలువచేసే మందులను ఉచితంగా అందజేశారు. శిబిరం ఏర్పాటుకు సహకరించిన గ్రామ పెద్దలకు డాక్టర్ బొట్ల రవి ప్రసాద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## టోర్నమెంట్ విన్నర్స్ రన్నర్స్‌కు బహుమతులు ప్రధానం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కొండుభోట్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సీసా ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ కన్వీనర్ ఎన్ శ్రావణ్ కుమార్ సీఈవో ఆధ్వర్యంలో సౌత్ జోన్ నేషనల్ ఛాంపియన్ షిప్ క్రికెట్ ఫైనల్స్ నిర్వహించడం జరిగింది. విజేతలుగా నిలిచిన అండర్ 14 అండర్ 17 జట్టులకు ముఖ్య అతిథులుగా హాజరైన బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘ అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు క్రీడాకారులకు విన్నార్స్, రన్నర్స్‌కు మొమేంటోలు, సర్టిఫికెట్లు మెడల్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో మొమెంటో స్పాన్సర్ మనలి చైతన్య రాంబాబు, శ్రీనివాసరావు, నామన శ్యామ్,నామన అధిశేషు, శివకుమార్, తదితరులు గ్రామస్థులు ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు. వీరందరికీ సీసా ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ తరపున సీఈఓ అభినందనలు తెలియజేశారు.

## విధ్వంసం నుండి వికాసానికి తొలి అడుగు



రేపల్లె, మేజర్‌న్యూస్: జగన్ రెడ్డి విధ్వంస పాలన నుండ కూటమి ప్రభుత్వం రాష్ట్ర వికాసం దిశగా అడుగులు వేస్తుందని కృష్ణ పశ్చిమ డెల్ట ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధర రావు అన్నారు. పట్టణంలోని 11వ, 12వ వార్డులో సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే ఉచిత ఇసుక విధానం అమలు, అన్న క్యాంటీన్ ల ఏర్పాటు చేశామని తెలిపారు. సామాజిక పింఛన్ పెంపు, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వందనం పథకం అమలు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మేక రామకృష్ణ, గోగినేని పట్టాభి రామారావు, వార్డు ఇంచార్జ్ వెనిగళ్ళ సుబ్రమణ్యం, బీసీ సెల్ నాయకులు మల్లికార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం



దర్శి, మేజర్‌న్యూస్: సంక్షేమం అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య అన్నారు. దర్శి మున్సిపాలిటీ పరిధిలోని 9 వార్డులో ఇంటింటికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయనపాల్గొన్నారు. ప్రతి ఇంటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుంది అని రాష్ట్రంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు ప్రజలకు చంద్రబాబు నాయుడు అందిస్తున్నారని అని ఆయన అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్లల చెరువు చిన్న, శ్రీనాథ్, శ్రీను, నాగమణి, విజయ, కృష్ణ నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం బాధితులకు చేయూత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం సమ్మెట వారిపాలెంలో సమ్మెట శ్రీనివాస రెడ్డి హైమావతి దంపతుల పూరి గృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల శుక్రవారం రాత్రి కాలి పోవడం జరిగింది. ఇంటిలో ఉన్న వస్తువులన్ని పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆదివారం రెడ్డి సేవా మిత్రా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, దుస్తులు, బియ్యంను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా మిత్ర అధ్యక్షులు నంగు గోవర్ధన్ రెడ్డి, సమ్మెట వారిపాలెం సర్పంచ్ పిట్టు నాగార్జున రెడ్డి, ఉప సర్పంచ్ వీరారెడ్డి, అక్కల బాబు రెడ్డి, శీలం రమేష్ రెడ్డి, సమ్మెట నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శ్రీనారాయణస్వామి ప్రత్యేక పూజల్లో ఈఓ నరసింహబాబు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ నిర్వహించగా పూజా కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహాబాబు కుటుంబ సభ్యులు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం ఆధ్వర్యంలో స్వామివారికి భక్తులతో కలిపి మేళతాళాలు ప్రదక్షిణలు చేసి మహానైవేద్యం సమర్పించి పూజలు చేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇఓ ప్రత్యేక ఏర్పాట్లుచేసి వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు కుటుంబ సభ్యులు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, స్థానికులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## కోట శ్రీనివాసరావు మృతి బాధాకరం: మంత్రి స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: విలక్షణ సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృతి బాధాకరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. కోట శ్రీనివాసరావు మృతి తెలుగు సినీ రంగానికి తీరని లోటని, పలు చిత్రాలలో వైవిధ్యమైన పాత్రలను ధరించి లక్షలాది ప్రజలను మెప్పించారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో కోటా శ్రీనివాసరావుని తెలియని వారు ఎవరు లేరని తెలిపారు. ఏ పాత్రనైనా అవలీలగా జీవించగల తత్వము శ్రీనివాసరావు సొంతమని తెలిపారు. శ్రీనివాస రావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని మంత్రి డాక్టర్ స్వామి తెలియజేశారు.

# అన్ని వర్గాల సంక్షేమం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం





## సుపరిపాలనలో మొదటి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల

పొదిలి, మేజర్‌న్యూస్:అన్ని వర్గాల సంక్షేమం కూతమి ప్రభుత్వంలోనే సాధ్యమని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఈగలపాడు, చిదంబరం పల్లి, గొల్లపల్లి, సూదనగుంట, రామాపురం, తుమ్మగుంట, అక్కచెరువు గ్రామాలలో నిర్వహించిన సుపరిపాలనలో మొదటి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మొదటి సంవత్సరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గతంలో రూ.3వేలు ఉన్న పెన్షన్ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఏకంగా 4000 చేసి ప్రతి నెల ఒకటో తేదీన లబ్ధిదారుల ఇళ్లకు వచ్చి ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం ద్వారా ఒక్కో విద్యార్థికి రూ.15వేలు తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 15నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుంద న్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోపే సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేసి అందరి మన్ననలు పొందుతుంటే, ఓర్వలేని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. తాను నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుడిపూడి భాస్కర్ ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, శివాలయంచైర్మన్ బొగ్గు వెంకట రామయ్య రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఉప్పలపాడు సొసైటీ అధ్యక్షులు ఉలవ గోపి, మాజీ శివాలయం చైర్మన్ సామంత పూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్‌బాషా, మండల యూత్ అధ్యక్షుడు పోపురి నరేష్‌బాబు, మండలయువ నాయకులు దోర్నాల అంజిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు మీగడ ఈశ్వర్‌రెడ్డి, మండల కార్య నిర్వాహక కార్యదర్శి వీరిశెట్టి సురేష్, విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ తానికొండ వెంకట్రావు, సీనియర్ నాయకులు కల్లూరి సోమయ్య, ఈగలపాడు, సర్పంచ్ చిన్నపరెడ్డి సుబ్బులు ఎర్రారెడ్డి, మాజీ సర్పంచ్ జయ రామిరెడ్డి, యువ నాయకులు పుట్టా ఏడుకొండలు, ముని శ్రీను, గోగినేని రమణయ్య పాల్గొన్నారు.



## హస్నాబాద్‌లో 'సుపరిపాలనలో తొలి అడుగు'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య ఆధ్వర్యంలో దోర్నాల మండలం లోని క్లస్టర్ 8 పరిధిలో హస్నాబాద్ గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించటం జరిగింది. ఈదర మల్లయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలోని కోటపై ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే ఆగిపోయిన అభివృద్ధిని పట్టా లెక్కించి సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ మంచి పాలనను అందిస్తున్నారని కృతజ్ఞత భావం ప్రజల్లో కనిపిస్తుందన్నారు. ప్రతి కుటుంబా నికి సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక చేయూత అందుతుంటే రెట్టింపు ఆనందం కనిపిస్తుందన్నారు. ఎక్కడికి వెళ్ళినా ప్రజలు సాదర స్వాగతం పలుకుతూ ఆదరిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు రైతులు ఎంతో సంతోషంతో ఉన్నారన్నారు. ఇలాంటి మంచి పాలనఅందిస్తున్న కూటమి ప్రభుత్వం. గత పాలనలో అరాచకం తప్ప జరిగిన అభివృద్ధి సంక్షేమ శూన్యం అన్నారు. తమ నాయకుడు చంద్రబాబుకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు, గౌరవ ప్రతిష్టలు ఉన్నాయన్నారు. ఆయన నాయకత్వంలో పనిచేస్తుండటాన్ని ప్రతి కార్యకర్త ఎక్కడికి వెళ్లిన గర్వంగా చెప్పుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బుస్సా నాగిరెడ్డి, ఒంటేరు రమణయ్య, ఒంటేరు గంగరాజు, యలకపాటి చెంచయ్య, ఒంటేరు నాగయ్య, చిత్తలూరి రామయ్య, (చిన్నోడు), యలకపాటి మరియబాబు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పేదరికం విద్యకు అడ్డుకాకూడదు

### కవర్తపు ఆది లక్ష్మమ్మ మార్కండేయ ఎడ్యుకేషన్ సొసైటీ సేవలు అభినందనీయం

### ప్రతిభ గల విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేసిన ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేదరికం విద్యకు అడ్డుకాకూడదని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. కవర్తపు ఆదిలక్ష్మమ్మ మార్కండేయ ఎడ్యుకేషనల్ సొసైటీ 22వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఒంగోలులోని శ్రీ షిర్డి సాయి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పేద పద్మశాలి 10వ తరగతి, ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌కు నిర్వహకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువుకు ప్రభుత్వం అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. పేదరికంతో ఎవ్వరూ విద్యకు దూరం కాకూడదని, అందుకోసం తాము స్థాపించిన డిజేఆర్ ట్రస్ట్ ద్వారా కొంత మందిని చదివిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సంస్థ వ్యవస్థాపకులు స్వర్గీయ కవర్తపు శ్రీణివాసరావు సామాజిక సేవాదృక్పథం కలవారని కొనియాడారు. ప్రతిభ గల విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. ఈకార్యక్రమానికి అధ్యక్షులుగా కవర్తపు బాలకృష్ణారావు, సభా నిర్వహకులుగా ప్రధాన కార్యదర్శి గుంటి మోహన్‌రావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కవర్తపు వెంకట ప్రసాద్, జంజనం శ్రీనివాసరావు, ముసలయ్య, గుద్దంటి లక్ష్మ నారాయణ, కవర్తపు రామ మోహన్, డా. అవినాష్, బండి రామకృష్ణ, జట్ల మురళీ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాది అరాచక ప్రభుత్వం.. టిడిపిది అభివృద్ధి ప్రభుత్వం

### – సూరారెడ్డిపాలెం ఎస్సీ కాలనీలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో దామచర్ల సత్య







టంగుటూరు, మేజర్‌న్యూస్: వైకాపా ప్రభుత్వం అరాచక ప్రభుత్వమని, ప్రస్తుత టిడిపి ప్రభుత్వం అభివృద్ధి ప్రభుత్వమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పేర్కొన్నారు. మండలంలోని సూరారెడ్డి పాలెం గ్రామంలో గల ఎస్సీ కాలనీలో ఆదివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరిగి టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు గురించి గ్రామస్తులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామస్తులు అందరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. కాలనీలోని అర్హులైన ప్రతి ఒక్కరు పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, గృహాలు మంజూరు తదితర పథకాలతో పాటు ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా అధికారులతో మాట్లాడి ప్రజలకు నీటి సరఫరా అందజేస్తామని తెలిపారు. గ్రామంలో ఆగిపోయిన అంతర్గత రోడ్లు, సైడ్ కాలువల పనులు తిరిగి పునర్నిర్మిస్తామని తెలిపారు. వైకాపా కొండపిలో ఏర్పాటుచేసిన సదస్సులో నాయకులు ఇష్టం వచ్చినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం మీద, రాష్ట్ర మంత్రి లోకేష్ మీద ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం మంచిపద్ధతి కాదని హెచ్చరించారు. మైకు దొరికిందా కాదని నోటికి వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని తెలిపారు.వైకాపా ప్రభుత్వ అరాచకాలను రాష్ట్ర ప్రజలు గుర్తించే 11సీట్లకు పరిమితం చేసిన పార్టీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని తెలిపారు. గుడివాడలో జరిగిన వైకాపా పార్టీ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు అసభ్యకరంగా ఎలా పడితే అలా మాట్లాడటం తగదన్నారు. వైకాపా నాయకులు నిరంతరం రాష్ట్రంలో అరాచకాలు సృష్టించడానికి పనికట్టుకుని పని చేస్తున్నట్లు దామచర్ల సత్య తెలిపారు. పార్టీ నాయకులు మొలకలపల్లి కోటేశ్వరరావు, బొజ్జ శ్రీను, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వస్త్ర బహూకరణ వేడుకలో శిద్దా లక్ష్మీ పద్మావతి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో జరిగిన శుభ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సతీమణి లక్ష్మి పద్మావతి హాజరయ్యారు. దర్శి పట్టణంలోని పిటీఎస్ కళ్యాణ మండపంలో జరిగిన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు సతీమణి శిద్దా లక్ష్మి పద్మావతి పాల్గొన్నారు. జుజ్జూరి, పొత్తూరి వారి వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులు మాధురి శరణ్య, లక్ష్మీ తనూజ, షణ్ముఖ భరద్వాజ్‌లను లక్ష్మీ పద్మావతి ఆశీర్వదించారు. పొత్తూరి రామారావు– నాగలక్ష్మి దంపతులు లక్ష్మీ పద్మావతిని శాలువతో సత్కరించారు. తరువాత అక్కడ జరిగిన లక్కీ కూపన్ డ్రాలో గెలిచిన వారికి శిద్దా లక్ష్మి పద్మావతి చేతులమీదుగా బహుమతులను అందజేశారు.



# మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీర్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనం, సంక్షేమ పథకాల, గత సమ్మె కాలం ఒప్పందాలని అమలు చేయాలని, స్కిల్ అన్ స్కిల్ కార్మికులను గుర్తించి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అర్ధరాత్రి నుండి సమ్మె చేపట్టటం జరిగింది. దానిలో భాగంగా ఆది వారం అద్దంకి మున్సిపాలిటీ ఆప్కాస్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న 30 మంది కార్మికులు సమ్మె చేపట్టటం జరిగింది. మున్సిపల్ ఆఫీస్ వద్ద శిబిరాన్ని ఏర్పాటు చేసి తమ డిమాండ్లు పరిష్కరించాలని నినాదించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర నాయకులు హెూమియో వైద్యులు కావూరి రఘు చంద్ర బాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు పట్టణంలోని ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడే దానికోసం



చాలా ప్రత్యేకమైన కృషి చేస్తున్నారని డాక్టర్ల కన్నా కార్మికులు చేసే కృషివల్లే ప్రజలు కొంతవరకైనా ఆరోగ్యంగా ఉండగలుగుతున్నారని తెలియజేశారు. పగలనకా రాత్రి అనక ప్రజలకి నిత్య సేవలు అందిస్తున్న కార్మికులు న్యాయమైన డిమాండ్స్ ని పరిష్కరించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని విద్యా వైద్యానికి ఎక్కువ ఖర్చు చేయవలసి వస్తుందని చాలీ చాలని వేతనాలతో కార్మికులు జీవించటమే చాలా కష్టం అవుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికులతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్మికులు సమ్మెకు మద్దతు తెలియజేస్తూ సిఐటియు మండల నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు మెడకల్ అండ్ హెల్త్ యూనియన్ నాయకులు కే ఏ రాజు. ఆల్ ఇండియా లాయర్ అసోసియేషన్ యూనియన్ ఐలు నాయకులు డి గంగాధర్. ప్రజా సంఘాల నాయకులు నాగేశ్వ రావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి ఆదాం, ఇంజనీరింగ్ విభాగం అద్దంకి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వి జాన్. ఉసిరిపాటి సామ్యూల్, మారుతి, జాషువా, మార్కు, కార్మికులందరూ సమ్మెలో పాల్గొనడం జరిగింది.



## మానవత సంస్థను ప్రోత్సహిద్దాం నైతిక విలువలను కాపాడుదాం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: మానవతా విలువలతో కూడిన సంస్థను ప్రోత్సహిస్తూ ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వటమే మానవత సంస్థ లక్ష్యం అని వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మానవతా సంస్థ కర్లపాలెం నూతన యూనిట్ ఏర్పాటు, పరిచయ కార్యక్రమాలు స్థానిక కర్లపాలెం వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం నందు జరిగినది. ఈ కార్యక్రమానికి డాక్టర్ శరత్ బోస్ అధ్యక్షుడు వహించగా రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలతో కూడిన సంస్థను ప్రోత్సహిద్దాం సభ్యులుగా చేరండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తూనుగుంట్ల వెంకట సుబ్బారావు, రామ్మోహన్ రావు, లలిత బాబు, నాగమల్లేశ్వరరావు, బి. సాంబయ్య. ఇనకొల్లు పోలీసు రావు. ఎం పరమ. ఎన్ గోవర్ధన్ రెడ్డి, బాలాజీ రెడ్డి, ఏ నరసింహారావు, జి .శ్రీనివాసరావు, శాంతారావు పాల్గొన్నారు.



## 'జంకే'కు గురవయ్య కృతజ్ఞతలు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం మండలం వైఎస్ఆర్ పార్టీ పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్‌గా బూదాల గురవయ్యని నియమించడం జరిగినది మార్కాపురం మాజీ శాసనసభ్యులు ఏపీఐఐసీ చైర్మన్ ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ పార్టీ మాజీ అధ్యక్షులు ప్రజెంట్ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జంకె వెంకటరెడ్డిని జంకె తనయుడు జంకె రామాంజనేయ రెడ్డిని వారి స్వగృహంలో మార్కాపూర్ మండల పార్టీ కన్వీనర్ పోరెడ్డి చెంచి రెడ్డి, స్టేట్ వాల్మీకి మాజీ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, శివరాంపురం సర్పంచ్ డినాదా గురు బ్రహ్మం, మందాటి శివారెడ్డి, తుమ్మ వెంకట్ రెడ్డి, పంబి వెంకట రెడ్డి, రమణా రెడ్డి, గౌస్ మొయిద్దీన్, సుబ్బారెడ్డి, కొత్తపల్లి గాలిరెడ్డి, భూదాల థామస్, మందగాలయ మోహన్ రావు, వెలుగొండయ్య, కిరణ్, అశోక్, చిన్న, శాలెం రవితేజ, జోసఫ్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఈ సన్మాన కార్యక్రమంలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డిని జంకె తనయుడు రామాంజనేయ రెడ్డిని శాలువా పూలమాలతో సన్మానించడం జరిగినది.

## శాకాంబరీగా అన్నపూర్ణదేవి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం బోలాయపాలెంలో వేంచేసినటువంటి అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర వారి దేవాలయంలో ఆషాడమాసాన్ని పురస్కరించుకుని అన్నపూర్ణాదేవి అమ్మవారికి శాకంబరీ దేవిగా అలంకణ చేశారు, ప్రజలందరు పాడిపంటలతో సుఖంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్తు స్మార్ట్ మీటర్లను తిరస్కరించండి



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లను తమ ఇళ్లకు బిగించకుండా ప్రజలు తిరస్కరించాలని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్. మణిలాల్ పిలుపు నిచ్చారు. సీపీఎం ఆఫీసులో జరిగినా సీపీఎం రేపల్లె పట్టణ కమిటీ సమావేశం సందర్భంగా సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ముందు ప్రతిపక్షంలో ఉన్నపుడు స్మార్ట్ మీటర్లు వద్దు పగలగొట్టండి అని చెప్పి కోర్టులో కేసులు వేసినా టీడీపీ నేతలు ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. విద్యుత్ చార్జీలు పెంచం అని చెప్పి అనేక రూపాల్లో విద్యుత్ చార్జీలు పెంచుతున్నారని పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దుచేయాలీ, ప్రజలు తాము వినియో గించని విద్యుత్‌కు బిల్లులు చెల్లిస్తున్నారు. విద్యుత్ సంస్థ తాము బిగించిన మీటర్ల రీడింగును తమ సిబ్బంది ద్వారా తీయిస్తూ బిల్లులు వసూలు చేస్తోంది. ఎటువంటి ఆటంకాలు లేకుండా జరుగుతున్న ఈ ప్రక్రియ కాకుండా అదానీ ప్రయోజనాలకు అనుగుణంగా రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆరోపించారు. పని చేస్తున్న మీటర్లను తొలగించి అదానీ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను పరిశ్రమ లకు, వాణిజ్య సముదాయా లకు, చిరువ్యాపారులకు బిగించారనీ, ఇప్పుడు అపార్టుమెంట్లకు, ప్రజల ఇళ్లకు బిగించడానికి సిద్ధపడ్డారు కావున ప్రజలు మీద అదనపు భారాలు పడే విద్యుత్ స్మార్ట్ మీటర్లును తిప్పికోటాలని పిలుపునిచ్చారు. దీనికి కోసం రేపల్లె పట్టణంలో దశలు వారి పోరాటం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రేపల్లె పట్టణ శాఖ కార్యదర్శి కె. అగస్టిన్, కేవీ. లక్ష్మణరావు, డి. అగస్టిన్, కే. రమేష్, కె. వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వెంకట ఉమామహేశ్వరరావు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో భట్టిప్రోలు మండల, పట్టణ, యువజన ఆర్యవైశ్య సంఘాల నూతన కమిటీల పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. 2025-2027 సంవత్సరాలకు ఈ కమిటీల నియామకం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా తూనుగుంట్ల సాయిబాబా, ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు తూనుగుంట్ల శ్రీనివాసరావు, విశిష్ట అతిథిగా తెనాలి పురపాలక సంఘ మాజీ చైర్మన్ పెండ్యాల వెంకటరావు, ప్రమాణ స్వీకార కార్యక్రమ నిర్వహణ కొరకు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు చుండూరు ఉమామహేశ్వరరావు, ప్రత్యేక ఆహ్వానితులుగా భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు వ్యవహరించారు .భట్టిప్రోలు మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులుగా చన్నా వెంకట ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా బూర్లే సుబ్బారావు, కోశాధికారిగా సుగ్గుల మధుసూదనరావు, భట్టిప్రోలు పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా మద్దుల చంద్ర కిషోర్, ప్రధాన కార్యదర్శిగా కోట వెంకట నాగ రాజన్, కోశాధికారిగా నాళం కోటేశ్వరరావు, శ్రీ వాసవి ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా అచ్యుత నాగ రమేష్, ప్రధాన కార్యదర్శిగా కొత్త నాగ వెంకట రవితేజ, కోశాధికారిగా మానేపల్లి జగదీష్, వీరితోపాటు అన్ని సంఘాలలో ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సహాయ కార్యదర్శి ,కార్యవర్గ సభ్యులు సుమారు 100 మంది పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. సాయిబాబా గారు మిగిలిన అతిథులు అందరూ మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా సంఘంలో బడుగు బలహీన వర్గాలకు సేవ చేసి వాసవి మాత సేవలో తరించాలి అని వివరించారు. నూతన అధ్యక్షులు తమ యొక్క భవిష్యత్ కార్యక్రమాలను తెలియజేసి అతిథులను శాలువాతో బొకేలతో సత్కరించారు.

## అన్నా రాంబాబుకు గురవయ్య అభినందనలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం మండలం వైఎస్ఆర్ పార్టీ పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్ భూదాల గురువయ్యని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గం వైకాపా ఇన్చార్జి అన్నా రాంబాబు నామీద నమ్మకముతో పబ్లిసిటీ ప్రెసిడెంట్‌గా నియమించడం జరిగినది నేను నాకు ఇచ్చిన పదవికి న్యాయం చేకూర్తానని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గం ఇంచార్జ్ అన్నా రాంబాబుకి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఆదివారం మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబుని పూలమాల శాలువాతో గౌరవప్రదముగా సన్మానించడం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమంలో మార్కాపురం మండల కన్వీనర్ పోరెడ్డి చెంచిరెడ్డి, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, శివరాంపురం సర్పంచ్ దయ్యాల నాద గురుబ్రహ్మ, పంబి వెంకటరెడ్డి గౌస్ మైద్దీన్ మందాటి శివారెడ్డి, తుమ్మ వెంకట్ రెడ్డి, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, గాలి రెడ్డి, భూదాల థామస్, మాజీ స్కూల్ చైర్మన్ బూదాల సురేష్, భూదాల వెలుగొండయ్య, భూదాల మోహన్ రావు, మంద గాలయ్య, భూదాల అశోక్, జోసఫ్, బూదాల చిన్న, భూదాల సాలెం, భూదాల రవితేజ, బూదాల కిరణ్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వైసిపి యువనేతల కృతజ్ఞతలు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని మద్దలకట్ట పంచాయితీలోని చాట్లమడ, అగ్రహారం ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. గత దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చేసిన కృషి ఫలించింది. వైసీపీ ప్రభుత్వంలో మంజూరు చేసిన తారు రోడ్డు ఎట్టకేలకు పూర్తయింది. మద్దలకట్ట నుంచి చాట్లమడ వరకు దాదాపు కోటి రూపాయల నిధులు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేసిన కృషిని అభినందిస్తూ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అగ్రహారం పార్టీ నాయకులు గాదం మల్లికార్జున, యువ నాయకులు వైవీ నారాయణ రెడ్డి ఎమ్మెల్యేను కలిసి ప్రత్యేక కృత్ణతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.